ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలి

సమావేశంలో మాట్లాడుతున్న పగడాల యాదయ్య

తుర్కయాంజాల్, డిసెంబర్ 19 : భవిష్యత్తులో మరిన్ని ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పగడాల యాదయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు గురువారం మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో సీపీఎం పార్టీ తుర్కయాంజాల్ మున్సిపాలిటీ ప్రథమ మహాసభలను పార్టీ నాయకులు అరుణ్‌కుమార్, శారద అధ్యక్షతన నిర్వహించారు. మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైన పగడాల యాదయ్య మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో పేదలు ఎంతో అన్యాయానికి గురవుతున్నారని అన్నారు. భవిష్యత్తులో ప్రజల పక్షాన పోరాడటానికి సీపీఎం సిద్ధంగా ఉందన్నారు. అనంతరం పార్టీ పలు తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి భాస్కర్, కార్యదర్శివర్గ సభ్యులు సామెల్, జగదీష్, నర్సింహ, స్థానిక నాయకులు కిషన్, సత్యనారాయణ, వెంకట కృష్ణ, ఆశీర్వాదం, ప్రకాశ్‌కారత్ తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు నిత్యావసర సరుకులు పంపిణీ

అనాథ పిల్లలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న అవంతి ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ ముత్యంశెట్టి శ్రీనివాస్‌రావు

అబ్దుల్లాపూర్‌మెట్, డిసెంబర్ 19 : మండల పరిధిలోని గుంతపల్లిలో ఉన్న అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో చైర్మన్ ముత్యంశెట్టి శ్రీనివాస్‌రావు అధ్వర్యంలో అనాథ పిల్లలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. అనాథ పిల్లలకు పప్పు ధాన్యాలు, నిత్యావసర వస్తువులు కళాశాల తరపున పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో కళాశాల హెచ్‌ఆర్ డైరెక్టర్ జయప్రద, ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి, ఎలక్ట్రానిక్ విభాగం అధిపతి కిశోర్‌రెడ్డి, క్యాంపస్ ఇన్‌చార్జి బోసుబాబు, పౌర సంబంధాల అధికారి శ్రీనివాస్‌నాయుడు, అధ్యాపకులు తదితరులు ఉన్నారు.

ఫుట్ ఓవర్ బ్రిడ్జిల ప్రతిపాదనలకు ఆమోదం

పెద్దఅంబర్‌పేట, డిసెంబర్ 19: మున్సిపాలిటీ కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని గురువారం తట్టిఅన్నారంలోని వార్డు కార్యాలయంలో చైర్‌పర్సన్ పండుగల జయశ్రీ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో 25 అంశాలపై చర్చించి ఆమోదం తెలిపారు. పెద్ద అంబర్‌పేటలోని 65వ జాతీయ రహదారిపై పెద్దఅంబర్‌పేట, పసుమాముల రోడ్డు దగ్గర, లక్ష్మారెడ్డిపాలెం హనుమాన్ గుడి వద్ద లిఫ్ట్‌తో కూడిన ఫుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించడానికి ఎన్‌హెచ్ఏఐ వారికి ప్రతిపాదనలు పంపించేందుకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ చామ సంపూర్ణారెడ్డి, కమిషనర్ రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జయశ్రీ

అక్రమ అరెస్టులకు భయపడం

- మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కంపేట ఆంజనేయులు
- సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ తీరుపై నిరసన

షాబాద్, డిసెంబర్ 19: ప్రభుత్వం చేస్తున్న అక్రమ అరెస్టులకు భయపడేది లేదని మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కంపేట ఆంజనేయులు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎస్సీ వర్గీకరణపై అత్యుత్సాహం ప్రదర్శిస్తూ, మాలలకు వ్యతిరేకంగా, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఏకపక్షంగా వర్గీకరణ చేస్తానంటున్నందుకు నిరసిస్తూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి (మాలల జేఏసీ)ఆధ్వర్యంలో గురువారం అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో స్థానిక సీఐ కాంతారెడ్డి, సిబ్బందితో కలిసి తెల్లవారుజామున 5గంటల ప్రాంతంలో మాల సంక్షేమ సంఘం నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ.. అక్రమ అరెస్టులతో రాజ్యాంగ రక్షణ ఉద్యమం ఆగదని తెలిపారు. ప్రభుత్వం తమ ఉద్యమాన్ని ఎంత అణచివేయాలని చూస్తే అంత రెట్టింపు స్థాయిలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

షాబాద్: మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కంపేట ఆంజనేయులును అరెస్టు చేసిన సీఐ కాంతారెడ్డి

మాల జేఏసీ నాయకుల ముందస్తు అరెస్టు

యాచారం : ఎస్సీ వర్గీకరణకు సీఎం రేవంత్‌రెడ్డి ఏకపక్షంగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ మాల జేఏసీ నాయకులు గురువారం అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చారు. అసెంబ్లీ ముట్టడిలో భాగంగా మాల జేఏసీ నాయకులను మండలంలో పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీసులు మేడిపల్లి పీఏసీఎస్ చైర్మన్ మక్కపల్లి స్వరూప, మాల కులాల ఐక్య వేదిక నాయకులు దోస మహేశ్, శివకుమార్‌ను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. యాచారం పోలీసులు తలారి మల్లేశ్, విజయ్‌కుమార్, గోపాల్‌ను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు చిక్కుడు గుండాలును అసెంబ్లీ వద్ద పోలీసులు అరెస్టు చేశారు. ధన్‌రాజ్‌ను లంగర్‌హౌస్ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని గుండాలు పేర్కొన్నారు. మాలలకు అన్యాయం చేయాలని చూస్తే రేవంత్‌రెడ్డికి రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

ముందస్తు అరెస్టులు అమానుషం

చేవెళ్ల రూరల్ : మాలల హక్కుల అణిచివేతల కుట్రలను నిరసిస్తూ చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వీర్యం చేయడానికి రేవంత్ సర్కార్ ముందస్తుగా అరెస్టులు చేయడం అమానుషమని మాల, మాల అనుబంధ కులాల హక్కుల పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ బండారి బాలకిషన్ అన్నారు. బుధవారం చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్తున్న వారిని శంకర్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టు చేసిన వారిలో మల్లె పూల శంకరయ్య, మాల వికాస్, మాల నర్సింహులు, ఎల్లకొండ వెంకటేష్, బి.రాములు తదితరులు ఉన్నారు.

మాల జేఏసీ నాయకులను అరెస్టు చేసిన హైదరాబాద్ (గ్రీన్ ఫార్మాసిటీ పోలీసులు

చేవెళ్ల రూరల్ : మాల హక్కుల పరిరక్షణ ఐక్యవేదిక సభ్యులను అరెస్ట్ చేసిన పోలీసులు

సొంత ఖర్చులతో రోడ్డుకు మరమ్మతులు

యాచారం, డిసెంబర్ 19 : మండల పరిధిలోని మేడిపల్లి–మల్కీజ్‌గూడ రోడ్డు పూర్తిగా అధ్వానంగా మారింది. బీటీ కొట్టుకుపోయి పలు చోట్ల గుంతల మయంగా మారింది. కంకర తేలి ఉండడంతో రోడ్డుపై రాకపోకలు సాగించే ప్రయాణికులు, వాహనదారులు నిత్యం నరకం చూస్తున్నారు. రోడ్డు గుంతల మయంగా మారడంతో ఆటోలు, ద్విచక్రవాహనాలు, కార్లు దెబ్బతింటున్నాయని వాహనదారులు వాపోతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో గ్రామానికి చెందిన ఏవీజీ ఫౌండేషన్ చైర్మన్ ఆడాల గణేష్ సహకారంతో గురువారం గ్రామస్తులు రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేసుకున్నారు. సొంత ఖర్చులతో ట్రాక్టర్ల ద్వారా మట్టి తెప్పించి సుమారు రెండు కిలో మీటర్ల మేరకు అక్కడక్కడ ఉన్న గుంతలను మట్టితో పూడ్చి రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేసుకున్నారు. ఎమ్మెల్యే దృష్టి సారించి రోడ్డుకు శాశ్వత మరమ్మతులు చేయించాలని గ్రామస్తులు, ప్రయాణికులు కోరుతున్నారు.

మాజీ ఎంపీపీకి బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

జంగయ్యయాదవ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న లక్ష్మీనర్సింహారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

కడ్తాల్, డిసెంబర్ 19 : తలకొండపల్లి మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సీఎల్ శ్రీనివాస్‌యాదవ్ తండ్రి విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు జంగయ్యయాదవ్ అనారోగ్యంతో బాధపడుతూ మూడు రోజుల క్రితం మృతి చెందారు. గురువారం సాయంత్రం సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి జంగయ్యయాదవ్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస్‌యాదవ్‌ను పరామర్శించి సానుభూతిని తెలిపారు. పరామర్శించిన వారిలో నరేందర్‌రెడ్డి, అశోక్‌ముదిరాజ్, శ్రీరామ్‌యాదవ్, రాజు, యాదయ్య, చంద్రయ్యగౌడ్, తిరుపతయ్యగౌడ్, సినీ ప్రముఖులు అంజి, విశ్వకార్తికేయన్, రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు సహకరించాలి

ఆమనగల్లు: దరఖాస్తుదారులతో మాట్లాడుతున్న కమిషనర్ వసంత

ఆమనగల్లు, డిసెంబర్ 19 : ఆమనగల్లు మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు దరఖాస్తుదారులు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ నర్ర వసంత పేర్కొన్నారు. సర్వేలో భాగంగా మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో సర్వే జరుగుతున్న తీరును ఆమె పరిశీలించారు.

చేవెళ్లలో..

చేవెళ్లటౌన్ : చేవెళ్లలో పంచాయతీ సిబ్బంది గురువారం ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు సేకరిస్తున్నారు. ఈ వివరాలను ఇందిరమ్మ ఇండ్ల ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తున్నామని చేవెళ్ల పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ తెలిపారు. దరఖాస్తుదారులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల టౌన్: వివరాలు సేకరిస్తున్న పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది

నేడు డయల్ యువర్ డీఎం

ఇబ్రహీంపట్నంరూరల్, డిసెంబర్ 19 : ఇబ్రహీంపట్నంప్రాంత పరిధిలోని ప్రజలు ఆర్టీసీకి సంబంధించిన సమస్యలపై డయల్ యువర్ డీఎం కార్యక్రమం ద్వారా తెలియజేయాలని ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో మే నేజర్ వెంకటనర్సప్ప గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం సాయంత్రం 4 నుంచి 5గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా ఆర్టీసీ బస్సులకు సం బంధించి ఎలాంటి ఇబ్బందులున్నా 9959226141 నంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయాలని తెలిపారు.

సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

చేవెళ్ల రూరల్, డిసెంబర్ 19 : సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని మోకిల ఏఎస్సై పద్మ అన్నారు. గురువారం శంకర్‌పల్లి మండల పరిధిలోని మహారాజ్ పేట్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్సై శివాని, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంజయ్య పాల్గొన్నారు.

దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలి

యాచారం, డిసెంబర్19 : దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యాచారం ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలో గురువారం సైకిల్ పెట్రోలింగ్ నిర్వహించారు. సైబర్ నేరాలు, దొంగతనాలు, సీసీ కెమెరాలు, అక్రమ రవాణా, డ్రగ్స్, మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు

చేవెళ్ల రూరల్, డిసెంబర్ 19 : ఇతర రాష్ట్రాలకు సంబంధించిన ప్రైవేట్ వాహనాలు, ట్యాక్సీ ప్లేట్ వాహనాలు తెలంగాణలోకి వచ్చిన సమయంలో ఇక్కడ ఉన్న డ్రైవర్లు పక్క రాష్ట్రాల వాహనాలను ఆపి ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని శంకర్‌పల్లి సీఐ శ్రీనివాస్ గౌడ్, కొండాపూర్ ఎంవీఐ (మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్) కె.సునీత అన్నారు. గురువారం శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఆర్టీవో అధికారులు, పోలీసుల ఆధ్వర్యంలో ప్రైవేట్ బస్సుల డ్రైవర్లు, ఓనర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సై సత్యనారాయణ, పోలీసులు సిబ్బంది, ప్రైవేట్ బస్సుల డ్రైవర్లు, ఓనర్లు తదితరులు పాల్గొన్నారు.

బాలికల భద్రతే షీటీం లక్ష్యం

మంచాల, డిసెంబర్ 19 : బాలికల భద్రత కోసం నిరంతరం షీటీం పనిచేస్తున్నదని మంచాల ఎస్సై లాలయ్య అన్నారు. గురువారం మంచాలలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో ప్రజలకు షీటీంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత అధికారులు అశ్విని, రాధ, విజయ, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

అప్పాజిగూడను మున్సిపాలిటీలో విలీనం చేయాలి

మొయినాబాద్, డిసెంబర్ 19 : కొత్తగా ఏర్పాటు చేయనున్న మొయినాబాద్ మున్సిపాలిటీలో అప్పాజిగూడ గ్రామాన్ని విలీనం చేయాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు గురువారం కలెక్టర్ నారాయణరెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యకు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు నాయకులు పాల్గొన్నారు.

రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డికి వినతి పత్రం అందిస్తున్న గ్రామస్తులు

ఫుట్ పాత్‌లు ఆక్రమిస్తే చర్యలు తప్పవు

చేవెళ్లటౌన్, డిసెంబర్ 19: ఫుట్ పాత్‌లను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ సీఐ వెంకటేశం తెలిపారు. చేవెళ్ల బస్టాండ్ నుంచి శంకర్‌పల్లి చౌరస్తా బీజాపూర్ రహదారిపై రోడ్డుకు ఇరువైపులా ఫుట్ పాత్‌ను ఆక్రమించిన వారిని గురువారం ట్రాఫిక్ పోలీసులు ఖాళీ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేవెళ్ల–బీజాపూర్ రహదారికి ఇరువైపులా ఫుట్ పాత్‌ను ఆక్రమించడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందన్నారు. వ్యాపారులు ఫుట్‌పాత్ మీద పండ్ల బండ్లు, టీ కొట్లు, డబ్బాలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్సైలు, అశోక్, చంద్రనాయక్, పోలీసు సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఫుట్ పాత్‌ను ఖాళీ చేయిస్తున్న ట్రాఫిక్ సీఐ వెంకటేశం

సర్కారు బడికి రూ.2 లక్షల వితరణ

పెద్దఅంబర్‌పేట, డిసెంబర్ 19: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించేందుకు మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ప్రధానోపాధ్యాయుడు కొండల్ రెడ్డి అన్నారు. అవెన్సీ ఫైనాన్స్ సర్వీస్ సంస్థ సహకారంతో సమర్థన్ వికలాంగుల సంస్థ ఆధ్వర్యంలో గురువారం మున్సిపాలిటీ పరిధి తట్టిఅన్నారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.2 లక్షల విలువైన వస్తువులను అందజేశారు. విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ చేశారు. క్రీడా పరికరాలు అందజేశారు. సంస్థ ప్రతినిధులు గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగులు అందుకున్న విద్యార్థులతో సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి

ఆదిబట్ల, డిసెంబర్ 19 : ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని మంగల్‌పల్లి మహనీయం ప్రార్థన మందిరంలో గురువారం పాస్టర్ డేవిడ్ అధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదిబట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కృపేశ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొప్పు జంగయ్య, టీపీసీసీ కార్యదర్శి కొత్త కుర్మ శివకుమార్, కౌన్సిలర్ నారని మౌనిక, రాజు, రమేశ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

జేఎన్ఎన్యయూఆర్ఎం కాలనీలో రిక్వెస్టు బస్టాప్

అబ్దుల్లాపూర్‌మెట్, డిసెంబర్ 19 : మండల కేంద్రంలోని జేఎన్ఎన్యూఆర్ఎం కాలనీలో బస్టాప్ లేక ఇబ్బందులు పడుతున్నామని సురక్ష సేవా సంఘంతో కలిసి హయత్‌నగర్ ఆర్టీసీ అధికారులకు వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఆర్టీసీ అధికారులు గురువారం కాలనీవాసులతో కలిసి రిక్వెస్ట్ బస్టాప్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సురక్ష సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిక్కెర గోపీశంకర్‌యాదవ్, సభ్యులు యాకూబ్, అబ్దుల్లాపూర్‌మెట్ డబుల్ బెడ్‌రూం వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షుడు శివాజి, ఆర్గనైజింగ్ కార్యదర్శి సోమశంకర్, కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, అనురాధ, కళ్యాణి, అంజమ్మ, మంగ, కవిత, మంగమ్మ, పూనిబాయి, సాయి తదితరులు ఉన్నారు.

పనులు సకాలంలో పూర్తిచేయాలి

పెద్దఅంబర్‌పేట, డిసెంబర్ 19: పెద్దఅంబర్‌పేటలోని అంబికానగర్‌కాలనీలో 7వ వార్డు పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులకు కౌన్సిలర్ దండెం కృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు. కమ్యూనిటీ హాల్ ఆవరణలో కొత్తగా బోరు వేయించారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు నాణ్యతగా చేపట్టాలని, సకాలంలో పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు చెట్టుపల్లి అంబేద్కర్ (చంటి), వెంకటేశ్వర్లు, వెంకట్‌రాములు, యాకయ్య, భద్రయ్య, ప్రవీణ్ పాల్గొన్నారు.

నీటిని వృథా చేయొద్దు

షాద్‌నగర్‌టౌన్, డిసెంబర్ 19: నీటిని వృథా చేయొద్దని షాద్‌నగర్ మున్సిపాలిటీ 20వ వార్డు కౌన్సిలర్ కొందూటి మహేశ్వరి అన్నారు. వార్డులో మున్సిపల్ నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన బోరు మోటర్‌ను గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకుడు గోపాల్, వార్డు అధికారి మంజుల తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని రక్షించండి

షాద్‌నగర్, డిసెంబర్ 19 : ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని బూర్గుల రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 228, 229లో ఉన్న ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని నేరళ్లచెరువు గ్రామస్తులు గురువారం ఫరూఖ్‌నగర్ తహసీల్దార్ పార్థసారథికి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ భూమి కబ్జాకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను కోరారు.

ఆరుట్లలో అమిత్ షా దిష్టిబొమ్మ దహనం

అమిత్ షా దిష్టి బొమ్మను దహనం చేస్తున్న అంబేద్కర్ సంఘం నాయకులు

మంచాల, డిసెంబర్ 19 : పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను అవమాన పరిచేలా అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మండల పరిధిలోని ఆరుట్లలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. గ్రామ వీధుల్లో అమిత్ షా దిష్టిబొమ్మను ఊరేగించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, జంగయ్య, నర్సింహ, దాసు, శ్రీకాంత్, శివ, అమర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

చేవెళ్ల రూరల్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణలు చెప్పాలని చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశంలో దళిత సంఘాలు ఏకమై పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.

అమిత్ షా క్షపాపణలు చెప్పాలి

చేవెళ్లటౌన్ : అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణలు చెప్పాలని చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఉన్నతమైన పదవుల్లో ఉండి అంబేద్కర్‌ను అవమానించడం దారుణమన్నారు. అంబేద్కర్‌ను కించపరిచి మాట్లాడినందుకు అమిత్ షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

సీపీఐ వాల్ పోస్టర్ విడుదల

మొయినాబాద్ : వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

పెద్ద అంబర్‌పేట్, డిసెంబర్ 19 : తెలంగాణ ప్రజల కోసం దేశ ప్రజల కోసం త్యాగాలు చేసిన చరిత్ర భారత కమ్యూనిష్టు పార్టీదని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రచారి అన్నారు. గురువారం అబ్దుల్లాపూర్‌మెట్టు మండల పరిదిలోని పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని రావి నారాయణ రెడ్డి కాలనీలో సీపీఐ పార్టీ వందేండ్ల ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 26న జరిగే ఉత్సవాల వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముత్యాల యాదిరెడ్డితో పాటు నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై వీరోచిత పోరాటం

మొయినాబాద్ : ప్రజా సమస్యలపై కమ్యూనిస్టు పార్టీ వీరోచితంగా పోరాటం చేస్తున్నదని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి ఈ నెల 26నాటికి వంద ఏండ్లు పూర్తవుతుందన్నారు. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను గురువారం సీపీఐ మండల కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ చేస్తున్న సేవలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీవోసీ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రభాకర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జలీల్, నాయకులు రాజు, వడ్ల రాములు, యశోద, గడి రాజు, లక్ష్మణ్, నర్సింహులు, రవి, బాలరాజు, వెంకటేశ్, బాల్‌రాజ్‌గౌడ్ పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

చింతలపల్లిలో వృద్ధులకు దుప్పట్లు అందజేస్తున్న అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బాలచందర్

ఆమనగల్లు, డిసెంబర్ 19 : మండల పరిధిలోని సంకటోనిపల్లి, మంగళపల్లి, చింతలపల్లి గ్రామాల్లో హైదరాబాద్‌లోని అభయ ఫౌండేషన్ సభ్యులు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బాలచందర్ మాట్లాడుతూ.. ప్రతి ఏడాది శీతాకాలంలో దుప్పట్లు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సంజీవ్‌కుమార్, మల్లికార్జున్, శ్రీనివాస్, రంజాన్, రవి, భగవాన్‌రెడ్డి, రూపం వెంకట్‌రెడ్డి, నాగభూషణం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్వెట్టర్లు పంపిణీ

విద్యార్థులకు స్వెట్టర్లు పంపిణీ చేసిన హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు

చేవెళ్ల రూరల్, డిసెంబర్ 19 : శంకర్‌పల్లి మండల పరిధిలోని ఎల్వెర్తి లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ రాజేశ్‌గౌడ్ రాజశ్రీ దంపతులు స్వెట్టర్లను అందజేశారు. చ